విద్యకు మించిన సంపద లేదు

పేదల తలరాతను మార్చే శక్తి విద్యకే ఉంది: ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

విశాలాంధ్ర - చిత్తూరు : విద్యకు మించిన సంపద లేదని, అటువంటి విద్యను ప్రతి పేద విద్యార్థికి అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు నగరంలోని కన్నన్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు ఉచితంగా ట్యాబ్ లను పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల తలరాతను మార్చే శక్తి విద్యకు ఉందని, నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించడంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల 8వ తరగతికి చెందిన 4,59,564 మంది విద్యార్థులకు, 59,176 మంది టీచర్ లకు రూ. 1,466 కోట్ల ఖర్చుతో బైజూస్ కంటెంట్ తో కూడిన 5,18,740 ట్యాబ్ లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ముఖ్యమంత్రి ఒక మేనమామగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఐశ్వర్యవంతులతో సమానంగా విద్యను అభ్యసించి ప్రపంచం వ్యాప్తంగా రాణించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, విద్యార్థులు దీని దృష్టిలో ఉంచుకుని బాగా చదవాలని తెలిపారు. దేశం, రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని, విద్య ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణ మాట్లాడుతూ విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకువచ్చారంతో పాటు విద్యార్థుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను తీసుకువచ్చారని తెలిపారు. విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను అందించడం జరుగుతున్నదని, దీనిలో అంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి విద్యావంతులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు డీఈఓ విజయేంద్రరావు జెడ్పి వైస్ చైర్మన్ రమ్య, నగర ఉప మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సమగ్ర శిక్షా అడిషనల్ కొ ఆర్డినేటర్ వెంకటరమణా రెడ్డి, చిత్తూరు డివై.ఈ.ఓ చంద్రశేఖర్,కార్పొరేటర్లు, జెడ్ పి టి సి లు,సమగ్ర శిక్షా సిఎంఓ గుణశేఖర్ రెడ్డి, ఐఈ కొ ఆర్డినేటర్ ప్రభాకర్ వర్మ, ఏఎల్ఎస్ కొ ఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి, ఎం ఈ ఓ సెల్వ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన గంగమ్మ జాతర

భక్తులను ఆకట్టుకున్న వేషకాలు - వెయ్యి కళ్లదులతో మహిళలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా కార్వేటి నగరం సంస్థానాధీశులు కాలంనాటి నుండి ప్రతి ఏడాది గంగమ్మ జాతరను డిసెంబరులోని కార్తీక మాసంలో ఆనవాయితీ ప్రకారం నిర్వహిస్తారు. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బుధవారం వేకువ జామున 2 గంటలకు ఆలయం వద్ద నుండి నగరంలోని నాలుగు రాళ్లవరకు మేళతాళాలు. ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈసందర్భంగా మహిళలు పురుషులు, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా భక్తులు అమ్మవారికి ఇంటి ంటా కర్పూర హారతులు పట్టి మొక్కులను తీర్చుకొన్నారు. మహిళలు అమ్మవారివెంట వేలాది సంఖ్యలో వెయ్యి కళ్లల దుత్తలను మోసి మొక్కులను తీర్చుకున్నారు, అలాగే యువత బండ వేషం, రాక్షసవేషం, గరగటం, మహాశక్తి వేషకాలతో పలువురుని ఆకట్టుకున్నారు. జాతరను తిలకించడానికి మండలంలో నుండే కాకుండా తమిళనాడు, కర్నాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కె.ప్రసాద్, ఉపాధ్యాక్షుడు రంగనాదమొదలి, కార్యదర్శి చంద్రశేఖర్శెట్టి గ్రామస్తులు పాల్గొన్నారు. జాతరకు సంబ రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ సీ.ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ఐలు దస్తగిరి, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

పాస్టర్లకు గౌరవ వేతనం అందించడం శుభ పరిణామం: ప్రవీణ్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాపట్ల జిల్లా చుండూరు హెలిపాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పాస్టర్లకు గౌరవ వేతనం అందించడం శుభ పరిణామం అని రాష్ట్రంలోని క్రైస్తవులు కృతజ్ఞతతో ఉన్నారని అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో బరియల్ గ్రౌండ్స్ అలాట్ చేయాలని ఒకవేళ ఉచితంగా లేకపోయినా పక్షంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి నియోజకవర్గాలలో ప్రభుత్వం దగ్గర అలినేషన్ ద్వారానైనా క్రైస్తవులకు ఇవ్వనున్నామని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాఖ మాత్యులు డాక్టర్ మేరుగు నాగార్జున ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు దిశ బాలరాజు ప్రధాన కార్యదర్శి వానలో డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

స్మగ్లర్ ఎమ్మెల్సీ అనంత బాబును అరెస్టు చేయాలి

విశాలాంధ్ర- తిరుపతి : డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యము ను దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన స్మగ్లర్ ఎమ్మెల్సీ అనంత బాబు ను జగన్మోహన్ రెడ్డి స్పందించి. ఎమ్మెల్సీ పదవిని రద్దుచేసి రాష్ట్ర పోలీసుల బాధ్యత రాహిత్యాన్నికారణంగా సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్ ను రద్దు చేసి అరెస్టు చేసి శిక్షించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పి అంజయ్య సారథ్యంలో బుధవారం సాయ ంత్రం ఐదు గంటలకు స్థానిక అంబేద్కర్ భవన్ ముందు ఎమ్మెల్సీ అనంతబాబు దిష్టిబొమ్మను కాల్చ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య చమతి ఇస్లాం నాయకులు బి.యస్.పి. నాయకులు విజయకుమార్, ప్రముఖ కవి, రచయిత ,గొడుగు జి.గోవిందయ్య ఎస్సీ ,ఎస్టీ ,ఉద్యోగ సంఘం.నాయకులు డాక్టర్: ఎం .ప్రసాదరావు. మురళి ,రిపబ్లికన్ పార్టీ నాయకులు పి. నాగులయ్య ,పి.గురప్ప ఏ. సుబ్రహ్మణ్యం అంబేద్కర్ యువజన సంఘం. నాయకులు గిరి, బీసీ నాయకులు రుద్ర కోటి సదాశివం. అంబేద్కర్ ఆర్మీ చీఫ్ డాక్టర్: గోపి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న జన్మదినం జగతికినిండుదనం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహి ంచారు. ఇందులో భాగంగా మొదట శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడే శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధు మాట్లాడుతూ... జగన్ తనకు దైవ సమానులు అన్నారు. 16ఏళ్లుగా తాను జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నానని చెప్పారు. ఈ ఏడాది జగన్ జన్మదిన వేడుకలు పండుగలా వారం రోజుల పాటు చేశామని చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరుడు, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి, ప్రజల దయవల్ల జగనన్న ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణ, లోకేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, నంద, సెన్నీరు కుప్పం శేఖర్, రామచంద్ర రెడ్డి, మున్నా, జయ శ్యామ్, తిరుకాల మల్లికార్జున్ గౌడ్, మోహన్ నాయుడు, శ్రీవారి సురేష్, కంచి గురవయ్య, లక్ష్మీపతి, మధు రెడ్డి, లీలా, హరినాయుడు, కంతా ఉదయ్ కుమార్, చింతా రాజేంద్ర, చంద్రయ్య నాయుడు, జగదీశ్వరయ్య, గోరా ,కిరణ్, వేణు, ప్రభాకర్, చింతామణిపాండు, ఫజల్, సుబ్బరాయుడు, గణేష్, తీగల చిన్న, మురళి యాదవ్,రవి, హరి రాయల్, వసల కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, ముని రామయ్య, సుమతి, సాగిరాభీ, సునీతసింగ్,దీపిక,లతా,రమూ ప్రభ, సునీత, లక్ష్మి, జయశ్రీ, బాబు, భావాజీ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -వెంకటగిరి: సీఎం జగన్ జన్మదిన వేడుకలను కౌన్సిలర్లు కార్యకర్తలు ఆయన అభిమా నులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా త్రిభుని థియేటర్ సెంటర్లో వైయస్సార్ విగ్రహం వద్ద ఐదో వార్డ్ కౌన్సిలర్ నారి శేఖర్ ఆధ్వర్యంలో వైయస్సార్ కు పూలమాలలు అనంతరంభారీ కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలకు పంచి పెట్టిన మాజీ మంత్రివర్యులు ,స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో గల వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి చిట్టేడు హరికృష్ణ, మైనారిటీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వారు అనంతరం ముస్లిం మత పెద్దల్లో ఆశీర్వదించారు. వెంకటగిరి లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు ఆసుపత్రి ప్రాంగణంలో ఫారెస్ట్ అధికారుల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ వాయిస్, చైర్మన్ లు కౌన్సిలర్లు, అధికారులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నేదురుమల్లి నివాసంలో జగన్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర- వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలను ఆంధ్రప్రదేశ్ కమ్యూ నిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ మరియు తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గం లోని వైస్సార్సీపీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తొట్టంబేడు: తొట్టంబేడు మండల వైసీపీ యువనేత కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఇందులో భాగంగా కాసరం, రాంబట్లపల్లి పాఠశాలల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. 1నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు చూసిరాత పుస్తకాలను అందజేశారు. ఇక గొట్టిపూడి గిరిజన కాలనీలో దుప్పట్లను పంపిణీ చేశారు. వినూత్నంగా పొలంలో పని చేసే మహిళా రైతు కూలీలు, పశువుల కాపరుల మధ్య పచ్చటి పొలాల్లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపి వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పేదవారు సంతృప్తిగా ప్రభుత్వ పథకాలను పొందాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మహాదేవ రెడ్డి, మహేష్ నాయుడు, నెల్లూరు పవన్, విజయ్, బాబు, మణికంత, శ్రీను, సూరి, గోపి, దాము, రవి, చెంచయ్య, హరి, మహేష్, పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు, గంగరాజు, భాను, పోలయ్య, రామయ్య, వెంకయ్య, మణి, ఆటో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత ఇబ్రహీంను హత్య చేయడం దారుణం: బొజ్జలవెంకటసుధీర్ రెడ్డి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: నరసారావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణకు పోరాటం చేస్తున్న టీడీపీ ముస్లిం మైనార్టీ నేత ఇబ్రహీం సాహెబ్ ను హత్య చేయడం దారుణమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ముస్లిం నేతలతో కలసి ఇబ్రహీం సాహెబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనార్టీ నేతలపై జగన్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. నరసరావుపేట పట్టణంలో అంతా చూస్తుండగానే మసీదు ఆస్తుల సంరక్షణ కోసం పోరాడుతున్న టీడీపీ నేత షేక్ ఇబ్రహీంను అత్యంత కిరాతకంగా హత్య చేయడం జగన్ సైతాన్ పాలనకి పరాకాష్ట అన్నారు. వైసీపీ మూకల దాడిలో గాయపడిన మరో కార్యకర్త అలీ పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఇవి ముమ్మాటికీ వైసీపీ సర్కారు స్పాన్సర్డ్ హత్యలని ఆయన ఆరోపించారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఉసురు తీశారని... ఇపుడు ఇబ్రహీం సాహెబ్ ని చంపేశారన్నారు. ఇబ్రహీంను అత్యంత పాశవికంగా హత్య చేసిన వారిని... అసలు సూత్రదారులైన వైసీపీ నేతల్ని తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఇబ్రహీం కుటుంబానికి, దాడిలో గాయపడిన అలీకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాలు పరిగణలోనికి తీసుకుని చర్యలు తీసుకోవాలని ఆనయ కోరారు. నరసరావుపేట లో జరిగిన హత్య పై ప్రతీ మానవతా వాది స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాకీరాలీ, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జిలానీ బాషా, పట్టణ మైనారిటీ అధ్యక్షులు షఫీ, ప్రధాన కార్యదర్శి కరీం, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ఖాధర్ బాషా, మాజీ కౌన్సిలర్ బషీర్, ఐటీడీపి ఖాదర్, మైనారిటీ నాయకులు మీర్జా, నజీర్ తదిదరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

-పలుచోట్ల మొక్కలు నాటిన అధికారులు

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీలో పలుచోట్ల ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి, రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ మొక్కలు నాటారు. అలాగే ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న జ్ఞానప్రద వేంకటేశ్వర స్వామి గుడి పక్కన కూడా అధికారులు మొక్కలు నాటారు. ఇంజనీరింగ్, సైన్స్, ఆర్ట్స్, కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాలల విద్యార్థులు, సేవా వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మధు, పరమగీతం, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , డీన్లు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనం నడిపితే నేరం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: ట్రాఫిక్ నిబంధన నియమావళి గురించి విద్యార్థి దశ నుండే వారికి అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలతో పాటు ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ బుధవారం నగరంలో పలు విద్యాసంస్థలలో ట్రాఫిక్ నియమావళి పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ డిఎస్పి కాటమరాజు సిఐ భాస్కర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, బాలికల క్యాంపస్, ఎస్ టివి నగర్, నందు రోడ్డు భద్రత పై విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పీ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని మరియు ట్రిపుల్ రైడింగ్ వల్ల కలిగే అనార్థాలు గురించి వివరించారు. రోడ్డు దాటునప్పుడు ఇరు వైపులా వాహనాలను గమనించి ముందుకు వెళ్లాలన్నారు ట్రాఫిక్ నిబంధన ప్రకారం నిర్ణీత వయసు వచ్చినప్పుడే వాహనాలను నడపాలని అలా కాదని మైనర్లుగా ఉన్నప్పుడు వాహనాలు నడిపితే నడిపే వారితో పాటు ఇతరులకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందువల్ల చదువుకునే వయసులో చదువుపైన ధ్యాస పెట్టి చదవాలని వాహనం నడుపు వయస్సు వచ్చినప్పుడు లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు.

ఎస్వీయూలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆరోగ్య కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు కె. మురళి రెడ్డి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపును ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. బోధనేతర సిబ్బంది పదవి విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్, మెటర్నిటీ హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ ప్రసన్న ఠాకూర్, సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ హేమ కుమార్ రెడ్డి, 23వ వార్డ్ కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, ఎస్వీయూ బోధన సిబ్బంది సంఘం కార్యదర్శి డాక్టర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్టీయూసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ముత్తువేలు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భరత్ రెడ్డి, ఎస్వీయూ సెక్రటరీ సుబ్రమణ్యం చెట్టి, మహిళా నాయకురాలు గౌరీ, బోధన, బోధనేతర సిబ్బంది, ఒప్పంద అధ్యాపకులు, టైం స్కేల్, ఎన్ఎంఆర్ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాదీమంజిల్ లో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి తదితరులు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పలువురు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్ మేరిగ మురళి, కమిషనర్ సాయినాథ్, మాజీ చైర్మన్లు కోడూరు కల్పలత, యారం మంజుల, నాయకులు బోమిడి శ్రీనివా సులు, అజీజ్ ఖాన్,బత్తిని విజయకుమార్, మీరారెడ్డి, గోపాల్ యాదవ్, షేక్. హాషిం పాల్గొన్నారు.

కడసారి చూపుకు... కదలి వచ్చిన జనం

- తుమ్మలగుంట వైకుంఠ దామంలో అంత్యక్రియలు పూర్తి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తమ అభిమాన నేత, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డిని కడసారి చూసేందుకు జనం భారీగా తరలి వచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్ర మణ్యం రెడ్డికి కడసారి వీడ్కోలు పలికారు. హిందూ సంప్రదాయం ప్రకారం బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో పార్థివ దేహానికి స్నానం చేయించి ముఖంపై తిరు నామం పెట్టి ఊరేగింపుగా స్మశాన వాటికకు తరలించారు. గ్రామంలో నుంచి ప్రారంభమైన అంతిమ యాత్రలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కంటతడి పెట్టిన ఉప ముఖ్యమంత్రి: తన స్నేహితుడైన చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి మరణం తట్టుకోలేక ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి కంటతడి పెట్టుకున్నారు. చెవిరెడ్డి ఇంటి వద్దకు వచ్చి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఆయన పాత జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుని కన్నీరు పెట్టారు. అనంతరం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డితో కలసి చెవిరెడ్డి భాస్కర్రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే తిరుపతి మాజీ ఎమ్మెల్యేలు చదలవాడ క్రిష్ణమూర్తి, సుగుణమ్మలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

తండ్రి కోసం తనయుడు తపన..: తన తండ్రి భౌతిక కాయానికి స్నానం చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన రెండు చేతులతో తల పట్టుకుని తండ్రి ముఖాన్ని తదేకంగా చూస్తూ కన్నీరు పెట్టడంతో అక్కడి వారం తా బోరున విలపించారు. అలాగే స్మశాన వాటికలో చితికి నిప్పు పెట్టడా నికి కొంత సమయం ముందు తండ్రి పాదాలకు తల తాకించి కన్నీరు పెట్టడాన్ని చూసిన అక్కడి వారం తా తండ్రి కోసం ఆ కొడుకు పడుతున్న తపన చూడాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తల్లి దండ్రులకుఎమ్మెల్యేచెవిరెడ్డిభాస్కర్ రెడ్డి ఇస్తున్న ప్రేమ, ఆదరణ, గౌరవం గురించి చర్చించుకున్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి రక్తదాన శిబిరానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి ,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జల కార్మిక సంఘం అధ్యక్షులు బిరేంద్ర వర్మ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాలాజీ రెడ్డి,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.తదనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించి వైద్య బృందం దాతల నుంచి సేకరిస్తున్న రక్తాన్ని పరిశీలించారు.ఆరోగ్యవంతుల ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమేష్, విద్యాసాగర్, చంద్రన్,సురేష్,రమాప్రియ,సీఐ శివ కుమార్ రెడ్డి,ఎస్సైలు పురుషోత్తం రెడ్డి,సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి, గురు ప్రసాద్, ఎంపిటిసి బాలయ్య, మండల వ్యవసాయ సలహా సంగం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ సర్పంచులు గోవింద్ స్వామి,రూబెన్, జయ,శేఖర్, జయ,మధురాజు, వైఎస్ఆర్సిపి నేతలు గోవింద స్వామి,సనాశయ్య,శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబు యాదవ్,రమణ,పరంధాం,ఉమాపతి, పునీత్ కుమార్,రాబర్ట్,పలువురు విద్యార్థులుహాజరయ్యారు.

పేద విద్యార్థుల విద్యా పెన్నిధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్

-ఎస్డిహెచ్ఆర్ విద్యాసంస్థల అధినేత చక్రవర్తి రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల విద్యా పెన్నిధి, ప్రజా నాయకుడని ఎస్డిహెచ్అర్ విద్యా సంస్థల అధినేత చక్రవర్తి రెడ్డి కొని యాడారు. ఈ మేరకు వైయస్సార్సీపీ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డాక్టర్ బి. ఓబుల్ రెడ్డి, లెక్కల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద సిఎం జగన్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చుతూ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్డిహెచ్ఆర్ విద్యాసంస్థల అధినేత చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అద్భుతంగా ఉందని, దేశం యావత్తు మన రాష్ట్రం వైపు చూడడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. వైయస్సార్ విద్యార్థి, యువజన విభాగం నేతలు డాక్టర్ బి. ఓబుల్ రెడ్డి, లెక్కల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు జగన్ జన్మదిన వేడుకలను లబ్ధి పొందిన నిరు ేద విద్యార్థుల మధ్య నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది పేద, బలహీన, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు విద్యార్థి లోకానికి అండగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నవరత్నాలను ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు దేవుడయ్యారని కొనియాడారు. జగనన్న పరిపాలన విధానం దేశంలోని ఎంతోమంది నేతలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి సంఘం యూనివర్సిటీ అధ్యక్షులు మణి, విద్యార్థి సంఘం నేతలు ప్రశాంత్, ప్రదీప్, నాగరాజు, భాష, విజయ ముని రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, హేమంత్, మహేంద్ర నాయక్, నరేంద్ర, కేదార్, సుంకురవి,రామలింగారెడ్డి,దినేష్,భార్గవ్,శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పండి:బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఆయన శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ ఆయనకు స్థానికులు దిష్టి తీసి హారతులతో ఘన స్వాగతం పలికారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు కన్నలికాలువ సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కాలువ కారణంగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఈ సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అరాచక పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. దీర్ఘ కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోకుండా ఓట్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇంటి పన్నులు, విద్యుత్, బస్సు ఛార్జీలు విపరీతంగా పెంచేసి ప్రజలపై భారం మోపుతున్నాడన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి పెరిగి పోవడంతో సామాన్యుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఇక ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తిలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఇక్కడ శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించదన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఇలా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్, 4వార్డు నాయకులు కె బాబు, ఈ. చెంగయ్య, రామమూర్తి, సుబ్రహ్మణ్యం, మణి, సుజిత్, నంద, బాలయ్య, సుధ, తిరుమలేశు, మురళి, బాలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు,తిరుపతిపార్లమెంటు కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిటిడి ఈఓ ధర్మారెడ్డికి పుత్ర వియోగం

- చెన్నై కావేరి హాస్పటల్లో కార్డియాక్ అరెస్ట్ తో మృతి

- నేడు కర్నూలు జిల్లాలోని స్వగ్రామంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర - తిరుమల : టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డికి పుత్ర వియోగం కలిగింది. కార్డియాక్ అరెస్ట్ తో చెన్నైలోని కావేరి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. మూడు రోజులుపాటు మృత్యువుతో పోరాడి కుమారుడు చంద్రమౌళిరెడ్డి మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. జనవరిలో తన వివాహం ఉన్నందున చెన్నై లో కార్డులు పంచే కార్యక్రమంలో ఉన్న చంద్రమౌళి రెడ్డి ఈ నెల 18వ తేదీ అకస్మాత్తుగా కుప్ప కూలిపోయాడు. వెంట ఉన్న మిత్రులు హుటాహుటిన స్థానిక కావేరి హాస్పిటల్ కు తరలించారు. కార్డియాక్ అరెస్ట్ అని గుర్తించిన వైద్యులు చికిత్స అందించారు. మూడు రోజులు పాటు నిరంతరాయంగా మెరుగైన వైద్యం అందించినప్పటికీ చంద్రమౌళి రెడ్డిని మృత్యువు కబలించింది. బుధవారం ఉదయం 8:20 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దాంతో మృతదేహాన్ని కర్నూలు జిల్లాలోని తమ స్వగ్రామం అయిన పారుమాంచాల కు రోడ్డు మార్గంలో తరలించారు. మార్గమధ్యంలో రేణిగుంట వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తో పాటు పలువురు టీటీడీ అధికారులు, ఉద్యోగులు నివాళులు అర్పించారు. కాగా గురువారం తమ స్వగ్రామంలో చంద్రమౌళి రెడ్డి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తారు. ధర్మారెడ్డి కుమారుడి మరణాన్ని జీర్ణించుకోలేని ఆప్తులు, శ్రేయోభిలాషులు అంతిమయాత్రలో పాల్గొనేందుకు కర్నూలు జిల్లాకు పయనమయ్యారు.

తోట కిష్టయ్యకు "కళాభోజ" పురస్కారం

విశాలాంధ్ర -వెంకటగిరి: శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో. రాయలసీమ రంగస్థలి - తిరుపతి వారి 32వ వార్షిక శ్రీకృష్ణదేవరాయ కలోత్సవాలు మంగళవారం నాడు తిరుపతి మహతి ఆడిటోరియం" లో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు కళాపోషకుల కు, కళాకారులకు "శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్" కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేశారు. తిరుపతి జిల్లా, వెంకటగిరి పట్టణానికి చెందిన... శ్రీకృష్ణదేవరాయ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ సంక్షేమ సంఘం, వెంకటగిరి అధ్యక్షులు...ప్రముఖ కళా సేవకులు, కళారాధకులు శ్రీ.తోట కృష్ణయ్య గారికి "శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్" కార్యక్రమంలో కళాకారుడు పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే శ్రీ. భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, మేయర్ శ్రీమతి. బి ఆర్ శిరీష, రాయలసీమ రంగస్థలికి సంబంధించిన ముఖ్యులు పాల్గొన్నారు.శ్రీ.తోట కృష్ణయ్య "శ్రీకృష్ణదేవరాయ కళాభోజ పురస్కారం" అందుకోవడం పట్ల పలు వురు శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, వెంకటగిరి ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

ఎస్.వి.యూ క్యాంపస్ స్కూల్ నందు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : నగరపాలక ప్రాథమిక పాఠశాల ఎస్.వి.యూ క్యాంపస్ స్కూల్ నందు ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు స్కూల్ పిల్లల సమ క్షంలో అంగరంగ వైభవంగా లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ కమలాపురం రాజారెడ్డి మిత్రబృందం మునప్ప మునీశ్వర్ రెడ్డి మార్గాచార్యుల ఉమాపతి ఆచారి శ్రీమంతుల రామయ్య చారి స్కూలు ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ స్కూల్ చైర్ పర్సన్ సాయి ప్రసన్న గారు కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు స్కూల్ పిల్లల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

గ్రామాల్లో పరిశుభ్రత పై దృష్టి సారించండి: డిపివో

విశాలాంధ్ర-వెదురుకుప్పం: వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య పనులు పై దృష్టి సారించాలని జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మి అన్నారు.బుధవారం మండలంలోని కొమరగుంట, బ్రాహ్మణ పల్లి లో గ్రామ సచివాలయాలు సందర్శించారు.రికార్డులు తనిఖీ చేశారు. చెత్త సేకరణ కేంద్రాలు పరిశీలించి మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ వెదురుకుప్పం మండల కేంద్రంలో గతంలో పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన సుజన అవినీతికి పాల్పడిన విషయమై డిప్యూటీ సిఎం నారాయణ స్వామి చర్యలకు ఆదేశించినట్లు వివరించారు. ఆ మేరకు షోకాజ్ నోటీసు కూడా ఇచ్చినట్లు చెప్పారు.మరో 10 రోజుల్లో చర్యలకు వుంటాయని చెప్పారు.మండలంలోని చెరువుల వేలం పాట కు చర్యలు చేపట్టాలని విస్తరణ అధికారి పురుషోత్తం ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ద్రాక్షయని,ఎంపిటిసి మునిచంద్రా రెడ్డి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు చదువుకుంటున్న విద్యార్థులకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే వెంకటే గౌడ విద్యార్థులకు 4వేలు ట్యాబులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఎంఈఓ లీలారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మండి సుధా, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు చాన్ను కమల్, కిరణ్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, బి ఆర్ సి కుమార్, కోదండ రామయ్య, హైదర్, రహీం ఖాన్, నాగరాజ్, దీపికా కృష్ణమూర్తి, శ్యాంసుందర్ రాజ్,రవి, రమేష్ రెడ్డి, షబ్బీర్,స్థానిక నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బైజుస్ ట్యాబులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దపంజాణి : స్థానిక పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ టాబ్లెట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పలమనేరు శాసనసభ సభ్యులు శ్రీ ఎన్ వెంకట గౌడ గారు మరియు చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ శ్రీనివాసులు గారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ శ్రీ రెడ్డప్ప గారు జెడ్పిటిసి సభ్యులు శ్రీమతి సుష్మా బాగా రెడ్డి మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాలసముద్రం : మండలంలో బుధవారం నాడు ఎంపీపీ శ్యామల శివప్రకాశ్ రాజు వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ మండల కన్వీనర్ తులసి యాదవ్ జడ్పిటిసి అనుబలగన్ ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన జగన్ మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో పథకాలు తెచ్చి వారు అభివృద్ధి కోరుకునే వ్యక్తి మన ముఖ్యమంత్రిని వారన్నారు తరువాత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన సాగనంపుదాం:టిడిపి

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని చౌడిరెడ్డి పల్లి పంచాయతీలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" నినాదందో గ్రామంలో ని ప్రజలు ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల ముందు ఎండకట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధ్యక్షులు సోమశేఖర్,కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకట రమణా రెడ్డి,ప్రసాద్ నాయుడు , గిరిధర్, రవి. రామాంజులు,పంచాయతీ నాయకులు నరసింహ రెడ్డి,శివ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం -రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన బంగారుపాళ్యంలో వైఎస్సార్సీపీ శ్రేణులు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మొగిలి నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులతో కలిసి పాదయాత్రతో బంగారుపాళ్యం పట్టణం కు చేరుకున్నారు .నాలుగు రోడ్ల కోడలి యందు భారీ కేక్ ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణం ఎందు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, మండల కన్వీనర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి ఎంపీపీ అమరావతి ,వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, తవణంపల్లి, యాదమరి, ఐరాల, పూతలపట్టు మండలాల కన్వీనర్లు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌడిరెడ్డి పల్లి పంచాయతీలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి"

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని చౌడిరెడ్డి పల్లి పంచాయతీలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" నినాదందో గ్రామంలో ని ప్రజలు ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల ముందు ఎండకట్టారు. ప్రభుత్వం ప్రజలకు కనీససౌకర్యాలు కూడా తీర్చకుండా రాష్ట్రన్ని అప్పుల పాలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలకు వివరించారు. ప్రభుత్వ వైఫల్యం ఎదుర్కోవడానికి ప్రజలు సన్నద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు అధ్యక్షులు సోమశేఖర్ గారు,కార్యదర్శి ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు వెంకట రమణా రెడ్డి ,ప్రసాద్ నాయుడు , గిరిధర్, రవి.రామాంజులు,పంచాయతీ నాయకులు నరసింహ రెడ్డి,శివ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాణిపాకంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - ఐరాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో కాణిపాకం వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు , అన్నదానం నిర్వహించారు. కాణిపాకం ఆటో స్టాండ్ కూడలిలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ సంక్షేమ రథసారథి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నరాసాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుజిరెడ్డి, ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, రవి ప్రసాద్, చిన్నారెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, చంద్రారెడ్డి, చిగరపల్లి గణేష్ రెడ్డి, ముదిగోళం సురేందర్ రెడ్డి, ఎంపీటీసీలు లతా రాజేష్ రెడ్డి, లీలా సుధీర్ ,గోపీనాథ్, ఓబుల్ రెడ్డి, రాగూరి భార్గవ్ రెడ్డి, ప్రసాద్, రామచంద్ర, ధనంజయ, బ్రహ్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పాఠశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఉండాలని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం వెంకట దాసరి పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఎంపీపీ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాహార లోపం లేకుండా ప్రభుత్వం అన్ని పోషకాలతో కూడిన పదార్థాలను అందించే విధంగా మెనూ ఉందని దీనిని సమర్థవంతంగా అమలు చేసే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి దామోదర్, ఎంపీటీసీ పోకల చంద్ర, హెచ్ఎం ఫాల్గుణ మునిరాజు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్

విశాలాంధ్ర - చౌడేపల్లె, : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల రారాజు అని మండలంలోని వైకాపా ప్రజాప్రతినిధులు,నాయకులు కొనియాడారు. బుధవారం సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా చారాల, దుర్గసముద్రం, పరికిదొన,గడ్డంవారి పల్లి, ఏ.కొత్తకోట, చింతమాకులపల్లి గ్రామపంచాయతీలలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు వైకాపా ప్రజాప్రతినిధులు,నాయకులు మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ప్రజల కష్టాలను నేరుగా చూశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జల్లికట్టు అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని పొదలగుంట గ్రామం లో బుధవారం నిర్వహించిన జల్లికట్టు ను కార్వేటినగరం సి ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై గోపి తమ సిబ్బందితో అడ్డుకున్నారు.ఉదయం నుంచి ఆ గ్రామానికి జిల్లాలో పలు ప్రాంతాల నుంచి జల్లికట్టు లో వినియోగించడానికి భారీగా తీసుకొచ్చారు.జల్లికట్టు లో పాల్గొనడానికి జనం తరలివచ్చారు. గత రెండు రోజులు గా సోషల్ మీడియా వేదికగా ప్రచారం కల్పించారు.ఎట్టికెలకు పోలీసులు అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ప్రకారం అడ్డుకున్నారు.దీంతో మండలంలో పలువురు జంతు ప్రేమికులు,ప్రజా ప్రతినిధులు పోలీసుల పనితీరుపై ప్రశంశలు అందజేశారు.

మండలంలో ముఖ్యమంత్రి జన్మదిన సంబరాలు

విశాలాంధ్ర - వి. కోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సర్కిల్ లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పంచుకుంటూ మండలంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 80 యూనిట్ల రక్తం సేకరించారు. కబడ్డీ, పరుగు పందేలు, రంగవల్లుల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎంపీపి యువరాజ్, వైస్ ఎంపిపి డా, తమీం ఖాన్, సర్పంచ్ పి. ఎస్. లక్ష్మి, ఉప సర్పంచ్ ఎస్. ఎ. అక్మల్ బాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజనేయులు, మండల కన్వీనర్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి డైరెక్టర్ బాలగురునాథ్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, జిల్లా పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు ఎస్. ఎ. గౌస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి ఛైర్మన్ అమర్నాథ్ పాల్గొన్నారు.

కౌంటర్‌ను ప్రారంభించిన బ్యాంకు చైర్మన్

విశాలాంధ్ర - పెద్దపంజాణి : పెద్ద పంజాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు సంఘ అధ్యక్షులు డి.శంకరప్ప గోల్డ్ సేఫ్ రూమ్ మరియు బ్యాంక్ కౌంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ ఎన్. రామరాజు మాట్లాడుతూ సంఘము నందు బంగారు ఆభరణాముల పై వ్యవసాయ రుణాలు పై 7 శాతం వ్యవసాయేతర రుణాలు పై10.5 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ను ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్ పి పి.ఎన్ రెడ్డప్ప మరియు మండల వైసీపీ కన్వీనర్ బాగారెడ్డి మరియు నాయకులు సహకార శాఖ చిత్తూరు జిల్లా యూనియన్ అధ్యక్షులు జి ఆనందం మరియు అధికారులు ప్యాక్స్ డవలప్మెంట్ అధికారులు ప్రవీణ్ కుమార్ రెడ్డి .శ్రీనివాసులు రెడ్డి ప్యాక్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు.హరనాథ్ రెడ్డి సహకార సంఘ సి ఈ ఓ లు ఉద్యోగులు పుంగనూరు శాఖ ఏజి ఎమ్ఎస్.అసాబి మరియు సూపర్ వైజర్ నాగ ప్రసాద్ సంఘ సిబంది రైతులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసినారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర పుంగనూరు: రాష్ట్ర జానపద కలల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్టాండ్ వైయస్సార్ విగ్రహం ఎదుట రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అందరూ సమక్షంలో భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు పంచుకొని తినిపించుకోవడం జరిగింది. అలాగే మండల పరిషత్ కార్యాలయం ఎదుట మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులుకార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు పంచుకోని సంబరాలు జరుపుకోన్నారు .ప్రభుత్వ వైద్యశాల నందు వైద్యశాల చైర్మన్ డాక్టర్ శరన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది అనేక మంది యువత ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చందా రెడ్డి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర - చౌడేపల్లె, : అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్.ఐ.రవికుమార్ పేర్కొన్నారు.ఆయన కథనం మేరకు వివరాలు.కర్ణాటక మద్యం రవాణా,విక్రయాలపై తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించమన్నారు.ఇందులో భాగంగా మండలంలోని ఆమినిగుంట పంచాయతీకి చెందిన లేట్ జయప్ప కుమారుడు సుబ్రహ్మణ్యం (46) అనే వ్యక్తి గ్రామ సమీపంలోని పొలాల్లో కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు.అతని వద్ద నుండి రూ.2798 విలువ చేసే 100 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.అనంతరం నిందితుడు అరెస్ట్,కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్.ఐ.వెల్లడించారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరులో బుధవారం సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని గకేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ ఎన్ రెడ్డి ప్రకాష్ ,కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసిం హులు శెట్టి, సర్పంచులు ఎస్. ఏ షుకూర్, నటరాజ, లక్ష్మీ దామోదర్, మునిరత్నం,రాణి, పోకల ఉమాదేవి, కృష్ణయ్య,ఎంపీటీసీలు రెడ్డి అహ్మద్ , బడిగనేని మంజుల మునస్వామి, పోకల చంద్ర, వైసిపి నాయకులు వల్లివేటి రాజారెడ్డి, నాదమునిరెడ్డి ,గోవిందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,రాయల్ మోహన్, మల్లారపు శంకరయ్య, షాజహాన్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

పలమనేరు - విశాలాంధ్ర : పలమనేరు నియోజకవర్గ పరిధిలో రూరల్ మండలంకు సంబంధించిన కొలమాసన పల్లిలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా గంగవరం మండలంలోని గంగవరం హెడ్ క్వాటర్స్ లో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. అనంతరం వాణి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది విద్యార్థులతో కలిసి చెట్లు నాటడం జరిగింది. పలమనేరు స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కేక్ ను ఎమ్మెల్యే వెంకటే గౌడ జడ్పీ చైర్మన్ వాసు వీరు ఇరువురు కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీ కృష్ణ, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్,రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, జడ్పిటిసి మల్లికా రంగ నాథం, మున్సిపల్ వైస్ చైర్మన్ లు చార్మా కమల్, కిరణ్, స్థానిక కౌన్సిలర్లు బి ఆర్ సి కుమార్, మండి సుధా, కోదండ రామయ్య, రవి, మున్నా, రహీం ఖాన్, హైదర్, నాగరాజ్, శ్యాంసుందర్ రాజ్, రమేష్ రెడ్డి,షబ్బీర్,ప్రసాద్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,గంగవరం మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, గజేంద్ర,జగన్మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

అన్ని రంగాలను బ్రష్టుపట్టించిన వైకాపా ప్రభుత్వం

-పులివర్తి నాని

విశాలాంధ్ర- చంద్రగిరి: వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అన్ని రంగాల ప్రజలను భ్రష్టు పట్టించారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని ధ్వజమెత్తారు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తొండవాడ పంచాయతీలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. తొండవాడ ముఖద్వారం నుండి ఎద్దుల బండిలో ఆయన గ్రామ కూడలిలో చేరుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొండవాడ పంచాయతీలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు గిరిధర్ రెడ్డి, మొక్కల కుమార్ రాజా రెడ్డి, తపస్సి సత్యనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవిచంద్ర, మండల పార్టీ అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా,మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, మాజీ జెడ్పిటిసి వీరంగారి రమేష్ రెడ్డి, రాష్ట్ర రైతు నాయకుడు శివ కోటేశ్వర్ రెడ్డి,బాపనపట్టు అమ్ములు నాగ రాజు,సక్కూరి ధనంజయ రెడ్డి,మండల మైనారిటీ అధ్యక్షులు మన్సూర్, ఐటీడీపీ మండల అధ్యక్షులు మారుపూరి రాకేశ్ చౌదరి, ఇసురుపాటి శంకర్, గురుమూర్తి రెడ్డి,వెంకటముని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసమే ట్యాబ్‌ల పంపిణీ : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం: విద్యారులకు ట్యాబ్‌ల ను రాష్ట్రవ్యాప్తంగా బుధవారం జగన్ సర్కార్ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా పంపిణీ చేసింది. ఇందులో భాగంగా కుప్పం లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు గుడిపల్లి మండలం చిన్నగొల్లపల్లిలో పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ సీఎం జగన్ ఈ మహోత్తర కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.59 లక్షల మంది విద్యార్థులకు ట్యాబ్‌లను, 59,176 మంది ఉపాధ్యాయులకు కూడా ట్యాబ్‌లు పంపిణీని చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ శ్రీదేవి, ఎంపిడిఓ, ఎంఆర్వో, స్థానిక సర్పంచ్, జెడ్పీటీసీ కృష్ణమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ కృష్ణమూర్తి, మాజీ సింగిల్ విండో చేర్మెన్ నాగభూషణం, వైకాపా నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

విశ్వం విద్యా సంస్థల్లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దిన వేడుకలు



విశాలాంధ్ర - తిరుపతి: జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా బుధవారం జీవకోన విశ్వం హై స్కూల్ ఆట స్థలము నందు దాదాపు 200 మంది విశ్వం విద్యార్థులు మ్యాథ్స్ డే మరియు రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో లో వినూత్నంగా కూర్చొని మ్యాథ్స్ డే కు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం రామానుజన్ జయంతి సందర్భంగా డిసెంబరు 22వ తేదీని జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ మానవ విజ్ఞానం లో అత్యంత ఉపయోగకరమ్కైన మరియు ఆసక్తికరమైన శాస్త్రాలలో గణితశాస్త్రం ఒకటి అని మరియు ప్రతి ఒక్కరూ వారి దైనందిన కార్యక్రమాలలోగణితం ఉపయోగిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్.తులసి విశ్వనాథరెడ్డి, హెచ్.ఎం. పి.సీ.సుబ్రహ్మణ్యం, మ్యాథ్స్ టీచర్ రాజు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వక్ బోర్డ్ చైర్మన్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణ ప్రజలకు సుపరిచితులు వైసిపి కౌన్సిలర్ అమ్ము వ రాష్ట్ర ప్రభుత్వం నుండిజిల్లా వక్కు బోర్డు చైర్మన్గా నియామక పత్రాలు అందుకని పట్టణానికి విచ్చేయడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఆయన మిత్రులు వెల్డర్ నజీర్ భాష కౌన్సిలర్ జేఎన్సి నరసింహులుఆధ్వర్యంలో జిల్లా వక్ బోర్డ్ చైర్మన్ అమ్మును డైరెక్టర్లను ఘనంగా బారి గజమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత అమ్ము మాట్లాడుతూ నాపై అభిమానంతో సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని కట్టబెట్టిన రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డికి కృతజ్ఞుడై ఉంటానని వారు తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అధిష్టానానికి మా నాయకులకు నమ్మకంగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రక్రుదిన్ షరీఫ్ కౌన్సిలర్లు కొండవీటి నటరాజ మనోహర్ జై కుమార్ యాదవ్ నాయకులు బాలు రాజేష్ ఇర్ఫాన్ ఖాన్ పేపర్లు పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - రామకుప్పం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన రామకుప్పం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా మండల కేంద్రంలోని వైయస్ ఆర్ సర్కిల్ వద్ద మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి భారీ ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ చేతుల మీదుగా విద్యార్థి నీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం బైక్ మరియు ఆటో ల పై ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిగుండా మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు కార్యక్రమంలో ఎంపిపి సుబ్రహ్మణ్యం మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి ఎంపీటీసీ లు సర్పంచులు రాజగోపాల్, సికిందర్, ఆనందప్ప, మరియు వైసీపీ నాయకులు ఆరేళ్ల జయప్ప, అమర్నాథ్, సైఫుల్లా, ఏజాజ్, గయాజుద్దీన్ ఖయ్యుం మరియు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలో వాడవాడలా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర మొదలి యార్ సంఘం అధ్యక్షులు బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో కూడా పలు సేవా కార్యక్రమంలో నిర్వహించారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గంగవరం: జగనన్న 50వ జన్మదిన సందర్భంగా ఈరోజు పలమనేరు నియోజకవర్గ పరిధిలో రూరల్ మండలంకు సంబంధించి కొలమాసనపల్లిలో కేక్ కటింగ్,గంగవరం మండల హెడ్ క్వాటర్స్ లో కేక్ కటింగ్ అన్నదానం,వాణి విద్యాసంస్థలు ఆధ్వర్యం లో ఫారెస్ట్ సిబ్బంది విద్యార్థులతో కలిసి చెట్లు నాటడం కేక్ కటింగ్, పలమనేరు మార్కెట్ యార్డ్ వద్ద కేక్ కటింగ్,పలమనేరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం కార్యక్రమాలు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు గారు మరియు నియోజకవర్గ,మండలాల నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించడం జరిగింది.

జల్లికట్టు అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని పొదలగుంట గ్రామం లో బుధవారం నిర్వహించిన జల్లికట్టును కార్వేటినగరం సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై గోపి తమ సిబ్బందితో అడ్డుకున్నారు.ఉదయం నుంచి ఆ గ్రామానికి జిల్లాలో పలు ప్రాంతాల నుంచి జల్లికట్టు లో వినియోగించడానికి భారీగా తీసుకొచ్చారు. జల్లికట్టులో పాల్గొనడానికి జనం తరలివచ్చారు. గత రెండు రోజులు గా సోషల్ మీడియా వేదికగా ప్రచారం కల్పించారు.ఎట్టికెలకు పోలీసులు అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలు ప్రకారం అడ్డుకున్నారు.దీంతో మండ లంలో పలువురు జంతు ప్రేమికులు,ప్రజా ప్రతినిధులు పోలీసుల పనితీరుపై ప్రశంశలు అందజేశారు.

నేడు విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి విద్యార్థులకు అందించే ట్యాబ్లను గురువారం అందించడం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో 3 గంటలకు ట్యాబ్ ల పంపిణీకి -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ట్యాబ్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. పాలసముద్రం, శ్రీరంగ రాజపురం, కార్వేటినగరం మండలాలకు చెందిన ఎంఈవోలు, విద్యార్థులు హాజరు కావాలని పేర్కొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి హేమచంద్ర రెడ్డి, సర్పంచ్ ఉషా నరసింహులు ఘనంగా నిర్వహించారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ మిట్ట మీద రాచపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ 21వ తేదీ నాటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. జన్మదినం సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

విద్యార్థులు పచ్చదనాన్ని పెంపొందించి పరిరక్షించాలి

:ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: విద్యార్థులు భూగోళంలో పచ్చదనాన్ని పెంపొందించి పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాలని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం,బోర్డ్‌ఫర్‌కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బిసిడిఈ), ఆంధ్రప్రదేశ్ ఉన్నతవిద్యామండలి, బ్రహ్మ కుమారీస్ తిరుపతి శాఖ సంయుక్తంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవం సందర్భంగా "కల్పతరుహ్" కార్యక్రమం ద్వారా ఎస్వీయూలోని శ్రీ జ్ఞాన ప్రద వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఉ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాజా రెడ్డి మాట్లాడుతూ మొక్కలు మాన వునికి జీవనా ధారమని తెలిపారు. కల్పతరుః కార్యక్రమం కోఆర్డినేటర్ వీణాకు మారి విద్యా ర్థులు తమ మొబైల్‌లో కల్పతరుహ్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకునే విధానం, క్యాం పస్‌లో ఉన్న సమయంలో మొక్కలు నాటి వాటిని పోషించే విధా నాన్ని విద్యార్థు లకు వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటి రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్, బిసిడిఈ కార్యదర్శి, సీఈఓ ఆచార్య దేవ కుమార్, విశ్వవిద్యాలయ సమన్వయకర్తలు ఆచార్య డి. కృష్ణమూర్తి, ఆచార్య కె. సుధా రాణి, వైరాలజీ విభాగం అధ్యాపకులు నరసింహ, రాజయోగ టీచర్ ప్రసన్న, బ్రహ్మకుమారీస్‌కు చెందిన రాఘవేంద్ర, వినోద్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు మహాత్మా గాంధీ ఓపెన్ జిమ్మును సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కళ్ళత్తూరు శేఖర్ రెడ్డి, సూళూరుపేట వైసీపీ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పము జుల విజయలక్ష్మి ,వైసీపీ నాయకులు జెట్టి వేణు యాదవ్, బాబు రెడ్డి ,తిరుపాల్ యాదవ్ ,తుపాకుల ,ప్రసాద్ ముస్లిం మైనార్టీ యూత్ నాయకులు అలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెళ్లకూరు : ఎంపీడీవో కార్యాలయం నందు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. సీఎం జగన్మోహన్ రెడ్డి 50 సంవత్సరాల సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పేదవారికి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్నాం ప్రిస్కిలా, మద్దాల సోమశేఖర్ రెడ్డి, ఎంపీడీవోకే సురేష్ బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

సీఎంజన్మదిన సందర్భంగా మొక్కలు నాటినఎంపీపీ,జడ్పీటీసీ

విశాలాంధ్ర - పెళ్లకూరు : సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మూడు రోజులు పాటు నిర్వహించన ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పోల ంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా,ఎంపీడీఓసురేష్‌బాబు, పలు శాఖలకు చెందిన అధికారులు, వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలతో కలసి మొక్క లు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల పేరుతో నేరుగా వారి ఖాతాలలో నగదు జమచేస్తూ వైస్సార్ బిడ్డ అనిపించుకుంటున్నాడని అన్నారు. దీంతో రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మునిరాజయ్య, ఏపీవో దయనందం, వెలుగు సీసీ కృష్ణయ్య, ఈసీ భాను శేఖర్, ఎంపీటీసీ కన్నలి కుమార్ స్వామి, నాయకులు పీవీ రమణారెడ్డి అట్లకృష్ణయ్య, ఎల్లు మోహన్, మట్టిపాటి చెంగయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

సీఎ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పెళ్లకూరు : మండలంలోని పెన్నేపల్లి గ్రామం నందు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుడు చైతన్య కృష్ణారెడ్డి , మారాబత్తిన సుధాకర్, హాజరయ్యారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్‌చేసి ప్రతి ఒక్కరికి జైజగన్మోహన్‌రెడ్డినినాదంతో తెలియజే శారు.చైతన్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు బలహీన వర్గాల వారికి మహా ఉన్నత నాయకుడని చైతన్య కృష్ణారెడ్డి తెలియజేశారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని పథకాల్లో అందజేలేని సీఎంలో ఉన్నారని కానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క పథకంలో పేదవారి ఇంటకి చేరుతున్నాయని తెలియజేశారు. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యే విధంగా మనందరం కష్టపడాలని సుధాకర్ తెలియజేశారు. ఆ గ్రామస్తుల కు ఫ్రూట్స్,చాక్లెట్లు,టిఫిన్‌పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలసుబ్ర మ ణ్యం, వైయస్ఆర్సీపీనాయకులు,సర్పంచ్‌చక్రపాణి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పేటలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50 వ జన్మదిన వేడుకలను సూళ్లూరుపేటలో శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎస్కేఎస్ కళ్యాణ మండపం నందు ఎమ్మెల్యే భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణ దానం చేసినట్లు అన్ని అన్నారు, ప్రమాదం జరిగినప్పుడు ఎంతోమంది సకాల ంలో రక్తమందక ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అలాంటి వారిని ఆదుకునేందుకే రక్తదాన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని ఈ రక్తదాన కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి రక్తదాతకు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కళ్ళత్తూరు శేఖర్ రెడ్డి ,సూళ్లూరుపేట వైసిపి పార్టీ నియోజ కవర్గ పరిశీలకులు మాల్యం సుధీర్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ విజ యలక్ష్మి, వైసిపి నాయకులు జెట్టి వేణు యాదవ్, తుపాకుల ప్రసాదు, తిరుపాలు, మున్సిపల్ కౌన్సిలర్ మిజూరు రామకృష్ణారెడ్డి ,కృపాకర్ రెడ్డి, బాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం వైయస్సార్ విగ్రహం ఎదుట వైఎస్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు వృద్ధులకు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద విద్యార్థులకు విద్యా, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వైద్యం అందించడంలో అహర్నిషలు కృషి చేస్తున్నరన్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, ఎ ఎం సి డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, మణి నాయుడు, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బూదూరు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కే ఎం రాజు, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి జి గురవయ్య, దేవత సంజీవయ్య, పోచమనేని ప్రభాకర్ నాయుడు, కే హరి ప్రసాద్,కార్యకర్తలు తదితర నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యంపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం : కలెక్టర్

విశాలాంధ్ర- సత్యవేడు: దేశంలో ఎక్కడ లేని విధంగా విద్యా వైద్యంపై ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చెప్పారు.బుధవారం సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం అధ్యక్షతన విద్యార్థులకు ట్యాబ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ మంజుల రమేష్, పుస్తకాల రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రనాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత రంగంగా ఎంచుకున్నట్లు గుర్తు చేశారు.ఇందులో భాగంగానే ప్రభుత్వ బడులను నాడు నేడు పథకంలో అభివృద్ధి పరిచినట్లు చెప్పారు.గతంలో పాఠశాలలో మరుగుదొడ్లు ఉన్న అవి దుర్గంధం వెదజల్లు తుండేవని అన్నారు.అయితే నాడు నేడులో తొమ్మిది రకాలు పనులు పూర్తి చేసి సుందరవణంగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు.తదనంతరం జిల్లా కలెక్టర్ వెంకటర మణారెడ్డి, ఎమ్మెల్యే ఆదిమూలం సంయుక్తంగా విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు.ఇందులో సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం, సత్యవేడు, నాగలాపురం, పిచ్చ టూరు, నారాయణవ నం,కేవిబి పురం,బుచ్చినాయుడు కండ్రిగ తదితర మండలాలు సంబంధించి 2936 విద్యార్థులకు, 450 ఉపాధ్యాయులకు 3386 ట్యాబ్లను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో బాలగణేషన్ ,ఎంఈఓ రవి, ఫారెస్ట్ రేంజర్ జై ప్రసాద్ రావు, సీఐ శివ కుమార్ రెడ్డి, ఎస్సైలు పురుషోత్తం రెడ్డి, వీరాంజనేయులు,వైయస్సార్ క్రాంతి పదం ఏపీఎం స్వర్ణలత, వైఎస్ఆర్సిపి జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు బిరేంద్ర వర్మ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాలాజీ రెడ్డి,సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం గురు ప్రసాద్, ఎంపిటిసి బాలయ్య,మండల వ్యవసాయ సలహా సంగం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, సర్పంచులు గోవింద్ స్వామి,రూబెన్, జయ,శేఖర్, జయ,మధు రాజు,వైఎస్ఆర్సిపి నేతలు గోవిందస్వామి,సనాశయ్య,శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబు యాదవ్,రమణ,పరంధాం,ఉమాపతి, పునీత్ కుమార్,రాబర్ట్,పలువురు విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

పోలిస్ యస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాల వయో పరిమితిపెంచాలి

ముఖ్యమంత్రి చిత్రపటానికి వినతిపత్రం అందజేసిన ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యస్ ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాలకు ఐదేళ్ల వయో పరిమితి పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బుధవారం స్థానిక తిరుపతి అన్నమయ్య సర్కిల్ ముఖ్యమంత్రి చిత్ర పాటనికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి చలపతి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోలిస్ కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి 27 సంవత్సరాలలోపు ఉండాలని ప్రభుత్వం ప్రకటించడం దారుణమని అభ్యర్థుల వయోపరిమితి 32 సంవత్సరాలకి పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగుల ఆవేదనను వినేందుకు కూడా ఇష్టపడడం లేదని నిరుద్యోగులు కలిసేందుకు కూడా అవకాశం కల్పించక పోవడానికి నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని,ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల దగ్గర ధర్నాలు చేపట్టడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి తానేటి వనిత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి లను కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి వినతులు సమర్పించామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిరుద్యోగులకు వయోపరిమితి పెంచుతూ శుభవార్త చెప్పాలని కోరారు. గత ప్రభుత్వం 2016లో 2018 లో నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆసమయంలో నోటిఫికేషన్‌ల మధ్య వ్యత్యాసాన్ని బట్టి అభ్యర్థుల వయో పరిమితి పెంచే వారని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి జాబ్ క్యాలెండర్ ప్రకటించి మూడు సంవత్సరాల తరువాత ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నోటిఫికేషన్ విడుదల చేశారని ఈ నోటిఫికేషన్ లో అభ్యర్థుల వయోపరిమితి 27 సంవత్సరాలుగా ప్రకటించడం సరికాదని గత నాలుగు సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేకపోవడం వలన అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వేలాది మంది యువత వయస్సు పెరిగిపోయి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోయామని వేదనకు గురవుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రం లో మూడు సంవత్సరాలు, తమిళనాడులో రెండు సంవత్సరాలు వయోపరి వయో పరిమితి పెంచారని నిరుద్యోగ యువత భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వయోపరిమితి విషయంలో పునరాలోచన చేసి 32 సంవత్సరాల కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మురళి. శివ .చంద్ర .సురేష్. ఈశ్వర్ పాల్గొన్నారు.

వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సీఎంజన్మదిన వేడుకలు

-150 మంది రక్తదానం

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మే యర్ భూమన అభినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ వి ద్యార్థి విభాగం నాయ కులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ నేతృత్వంలో వర్సిటీలోని ప్రకాశం భవన్ వద్ద కార్పోరేటర్ వెంకటే శ్వర్లు, ఎస్వీయూ అధ్యా కులు డాక్టర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, ఒప్పంద అధ్యాపకుల సంఘం కార్యదర్శి డాక్టర్ ఐఎస్ కిషోర్ తో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం తుడా కార్యాలయం వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్వీయూ వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జగనన్న విద్యార్థుల కోసం అమ్మబడి, విద్య దీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టి ప్రతి పేదవాడు చదువుకోవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. విద్యార్థులు 2024 ఎన్నికలలో జగనన్న విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముని, నరేష్, యుగంధర్,సుకుమార్,చరణ్,రాజా, అజిత్,మోహన్ ,గౌతమ్, చందు,రాజేష్, యోగి, పవన్,హేమ,రాజేష్,గుణ,బాలాజీ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం చేయడం తన అదృష్టం

-బొల్లినేని జగన్నాధం నాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: విశ్రాంత ఉద్యోగులకు సన్మానం చేయడం తన అదృష్టమని జేకే స్టీల్స్ అధినేత, సంఘ సేవకులు బొల్లినేని జగన్నాధం నాయుడు అన్నారు. తొట్టంబేడు బాలికల జూనియర్ కళాశాల సమీపంలో గల విశ్రాంత ఉద్యోగుల భవనం ప్రారంభో త్సవంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగులు కూడా ఆయనను దుశ్శా లువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులు తమ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపా లని కోరుకు న్నారు. వీరికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక విశ్రాంత ఉద్యోగులు బొల్లినేని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

జనం సొమ్ముతో జగన్ పుట్టిన రోజు వేడుకలా

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష ధ్వజం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనం సొమ్ముతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరపడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతం చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. ప్రతి నెలా అప్పు చేసి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారన్నారు. ఏపీ అప్పు ప్రస్తుతం రూ.8లక్షల కోట్లు దాటిందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలకు ప్రభుత్వం రూ.2.50కోట్లు కేటాయించడం బాధాకరమన్నారు. ఎజగన్ జన్మదినం వేడుకల పేరుతో వైసీపీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని చక్రాల ఉష ఆరోపించారు. జగన్ ఇకనైనా ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలని చక్రాల ఉష హితవు పలికారు.

మిద్దెల హరి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50 వ జన్మదిన వేడుకలు బుధవారం మిద్దెల హరి ఆధ్వర్యంలో రేణిగుంటలోని అక్షయ క్షేత్రం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో నిర్వహించారు. దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మిద్దెల హరి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన ఉందన్నారు. అందరూ జగనన్నను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు రామిరెడ్డి, మిద్దెల హరి యువసేన కార్యవర్గ సభ్యులు ఇసుకమట్ల బాల, చల్లా సుధాకర్, గంజి వెంకటేష్, దావాలగిరి, ప్రభాకర్, వెంకటేష్, బాబు, అక్షయ క్షేత్రం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో వ్యక్తి దారుణ హత్య

పోలీసుల అదుపులో అనుమానితుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణ శివారులో చంద్రగిరి చంద్రయ్య ఆచారి (56) అనే తంత్ర వైద్యుని బుధవారం ఉదయం 10.30గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు గొంతుకోసి అతికిరాతకంగా చంపారు. ఈ సంఘటన శ్రీకాళహస్తిలో సంచలనం కలిగించింది. ఈ దారుణానికి సంబంధించి నాయుడుపేట సమీపంలోని పాపిరెడ్డిగారిపల్లెకు సంబంధించిన నాగార్జునరెడ్డి అనే వ్యక్తిని శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం కైలాసగిరి కాలనీకి చెందిన చంద్రగిరి చంద్రయ్య ఆచారికి భార్య నిర్మల, కూతురు నీలావతి, కుమారుడు రుద్ర ఉన్నారు. పిల్లలకు ఇద్దరికి వివాహమైంది. కుమార్తె నీలావతి తన భర్తతో కలసి కైలాసగిరి కాలనీలో నివాసం ఉంటోంది. చంద్రయ్య ఆచారి కైలాసగిరి కాలనీలోని తన ఇంటిని విక్రయించి... పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో ఇల్లు నిర్మించుకుని అక్కడే కాపురం ఉంటున్నాడు. ఈయన ఆరోగ్యం బాగా లేని వారికి మంత్రించడం, తంత్రాలు వేయడం చేస్తుండేవాడు. అదేవిధంగా జ్యోతిష్యం చెప్పేవాడు. ఈయన పల్లెలకు కూడా వెళ్లేవాడు. తన వద్దకు వచ్చే వారికి మంత్రించడం, తంత్రాలు వేయడం, జ్యోతిష్యం చెప్పడం కోసం ఈయన కైలాసగిరి కాలనీ సమీపంలోని ఉపాధ్యాయనగర్ వద్ద ఒక గది నిర్మించుకున్నాడు. కొంతకాలం కిందట ఉపాధ్యాయనగర్ వద్ద బోర్డు కూడా ఈయన ఏర్పాటు చేశాడు. చంద్రయ్య ఆచారి వద్దకు పలువురు వచ్చి మంత్రించుకోవడం... తంత్రాలు వేయించుకోవడం... జ్యోతిష్యం చెప్పించుకోవడం చేసే వారు. ఎవరితో ఈయనకు విరోధం లేదు. కుటుంబ జీవనం కోసం చంద్రయ్య ఆచారి ఈ వృత్తిని ఎంచుకున్నాడు. ఇలాంటి వ్యక్తిని పట్టపగలే గొంతుకోసి దారుణంగా హత్య చేయడం చర్చనీయాంశంగా మారింది. వైద్యం కోసం వచ్చే వారే ఇలా చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

నాగార్జునరెడ్డి పనేనా...?: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఉపాధ్యాయనగర్ లో చంద్రయ్య ఆచారిని అతికిరాతకంగా గొంతుకోసి చంపింది నాగార్జునరెడ్డి పనేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈయన శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసుల అదుపులో ఉన్నాడు. నాయుడుపేట సమీపంలోని పాపిరెడ్డిగారిపల్లెకు చెందిన నాగార్జునరెడ్డి దంపతులకు సంతానం కోసం మూడేళ్లుగా శ్రీకాళహస్తిలోని చంద్రయ్య ఆచారి వద్దకు తిరుగుతున్నారు. చంద్రయ్య ఆచారి ఈ దంపతులకు మంత్రించడం, తంత్రాలు వేయడం చేస్తున్నాడు. అయినా వారికి సంతానం కలుగలేదు. తంత్ర వైద్యం కోసం నాగార్జునరెడ్డి దంపతులు మంగళవారం కూడా చంద్రయ్య ఆచారి వద్దకు వచ్చినట్లు సమాచారం. మూడేళ్లుగా చంద్రయ్య ఆచారి వద్ద తంత్ర వైద్యం చేయించుకుంటున్నప్పటికీ సంతానం కలుగక పోవడంతో నాగార్జునరెడ్డి ఆగ్రహానికి గురైనట్లు సమాచారం. బుధవారం ఉదయం నాగార్జునరెడ్డి శ్రీకాళహస్తికి వచ్చాడు. చంద్రయ్య ఆచారిని కలసినట్లు తెలిసింది. ఆ తరువాతనే ఈ హత్య జరగడంతో పోలీసులు నాగార్జునరెడ్డిని అనుమానిస్తున్నారు. కాగా ఆయన ఈ హత్యతో తనకు సంబంధం లేదని... చంద్రయ్య ఇంటికి తాను వచ్చానని... సిగరెట్ తెమ్మంటే తాను దుకాణానికి వెళ్లానని... సిగరెట్ తెచ్చే లోపు ఈ హత్య జరిగిందని ఆయన పోలీసులకు చెప్పినట్లు సమాచారం.

క్లూస్ టీం పరిశీలన: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఉపాధ్యాయనగర్ వద్ద హత్య జరిగిన స్థలం వద్ద తిరుపతి నుంచి వచ్చిన క్లూస్ టీం పరిశీలించింది. పోలీసు జాగిలం హత్య జరిగిన స్థలం నుంచి మొదట పక్కనే ఉన్న నూతనంగా నిర్మించిన దేవునిబాట సిమెంటు రోడ్డు పైకి వచ్చింది. అక్కడ నుంచి ఉత్తర దిశగా వచ్చి తూర్పు వైపుగా ఉన్న సిమెంటు రోడ్డు ద్వారా శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గం తారురోడ్డు వరకు వచ్చి ఆగింది. హత్యకు పాల్పడిన వారు ఇక్కడ నుంచి వాహనం ద్వారా వెళ్లి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెబుదాం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం బసవయ్యపాళెంలో బుధవారం 'ఇదేం ఖర్మ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ధరలు విపరీతంగా పెంచేయడంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై పోలీసుల సాయంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అభివృద్ధి జాడే లేదన్నారు. తొట్టంబేడు మండలంలో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జ్ రావిళ్ళ మునిరాజా నాయుడు, ప్రతాప్ రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షులు సుబ్బయ్య, ఎస్టీ సెల్ నాయకులు వెంకటసుబ్బయ్య, జయచంద్ర నాయుడు, రామకృష్ణమనాయుడు, గుత్తా విజయ్ నాయుడు, రాఘవులు, బయ్యారెడ్డి, సింగమాల సునీల్, పాల్గుణ, భార్గవ్, గ్రామ నాయకులు కోదండం, వెంకటరమణ, సతీష్, మునెయ్య, సాంబ, హేమంత్, బాల, రాము, గురప్ప , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మారుతిరావుకు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థి మార్తాటి మారుతి రావుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసిందనిరీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య.పి.కిరణ్మయి తెలిపారు. మెకానికల్ ఇంజినీరింగ్ పరిశోధన పర్యవేక్షకుడు డాక్టర్ యన్.వి.వి.యస్.సుధీర్ పర్యవేక్షణలో "ఇన్వెస్టిగేషన్ ఆన్ ఇన్‌ఫ్లియన్స్ ఆఫ్ యోలాజికల్ క్విన్ చింగ్ మీడియం ఆన్ అల్యూమినియం 2585 అలయ్" అనే అంశంపై పరిశోధక గ్రంథాన్ని వర్సిటికి సమర్పించినందుకు మార్తాటి మారుతి రావుకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసినట్లు ఆచార్య.పి.కిరణ్మయి తెలిపారు.

మోస పోయిన కాశీమ్ బీ కి న్యాయం చేయాలి: సిపిఐ

ఆత్మహత్యా యత్నం చేసుకున్న యువతి ని పరమార్శించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రేమ పేరు తో నమ్మిచ్చి మోసం చేసిన రాజేష్ గౌడ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, మోస పోయిన కాశీమ్ బీ కి న్యాయం చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తిలో చికిత్స పొందుతున్న ఆత్మహత్యా యత్నం చేసుకున్న యువతి కాశీమ్ బీని సిపిఐ నాయుకులు పరామర్శించారు. శ్రీకాళహస్తి ప్రభుత్వఆసుపత్రి లో చికిత్స పొందుతున్న గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ కు చెందిన ఖాసీంభీ అనే యువతి తడమండలం మాంబట్టు సెజ్ లో ఓ పరిశ్రమలో పనిచేస్తుందని, సూళ్లూరుపేట, బాపూజీ కాలనీలో నివాసం ఉంటున్న రాజేష్ గౌడ్ గత రెండు సంవత్సరాలనుండి ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి వేరే అమ్మాయి తో నిచ్చితార్ధం చేసుకోవడం తో ఖాసీంభీ ఈ నెల 20న జాకెట్ పిన్నులు మింగి ఆత్మహత్యా యత్నం చేసుకుందని తెలిపారు. ప్రేమ పేరు తో నమ్మిచ్చి మోసం చేసిన రాజేష్ గౌడ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, మోస పోయిన కాశీమ్ బీ కి న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు జనమాల గురవయ్య, రొడ్డ గోపి, నవీన్, వెంకటేష్, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు: సి.ఐ.

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నాయుడుపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు తెలిపారు. బుధవారం పట్టణపరిధిలో ట్రాఫిక్‌ను స్వయంగా పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రత్యేకంగా ఇన్స్పెక్టర్ కృష్ణయ్యను నియమిస్తున్నట్లు ఆయనతెలిపారు.పట్టణంలోని దుకాణదారులు తమ దుకాణాల ముందు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ సం దర్భంగా దొంగతనాలు జరగకుండా ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పట్టణంలో కాపురం ఉన్న గృహస్తులు ఊరువదిలి బయటికివెళ్లే సమయంలో పోలీసులకు తప్పక తెలియచేయాలని కోరారు. ఆగృహాల వద్దపోలీసుగస్తీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్ఆర్ కళ్యాణ మండపం నందు మెగారక్తదానశిబిరం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణ పరిధిలో డి ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు బుధవారం స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డాక్టర్ సందీప్ శ్రీనివాస్, నాయుడుపేట సి.హెచ్. సి.సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు, నాయుడుపేట డివిజన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వికాస్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నందు వైద్య సిబ్బంది పాల్గొన్నారు వైద్య సిబ్బందికి సూ పర్వైజర్ భారతాల సాయిరాం కిషోర్ సహాయ,సహకారాలు అందించారు. ఈ రక్తదానశిబిరంలో సుమారు 300 మంది దాతలు పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున,దారా రవి తదితరులు పాల్గొన్నారు.

దక్కిలి మండలంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: సీఎం శ్రీ వైయస్ జగన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ వెలికింటి రమణారెడ్డి ఆధ్వర్యంలోరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు దక్కిలి మండలంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో తొలుత కేక్ కట్ చేసి జగనన్న పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దక్కిలి మండలంలోని నందు రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాల్లో లు,సర్పంచ్ లు మరియు కార్యకర్తలు,అభిమనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

BEFORE THE CHAIRMAN, MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM V ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI

MVOP No. 84/2022

N. Madhusudhan Prasad s/o.N.Siva ramakrishna Naidu □Petitioner

VS

Madhi @ Mathiyalagan & others ....Respondents

NOTICE TO RESPONDENT NO. 3

Reliance General Insurance Company Ltd., rep. by its Branch Manager, holding office at Opp. ICICI Bank, D.No. 9-64, 2nd floor, AIR Bypass road, Amaravathi Nagar, Tirupati

Please lake notice the above O.P. filed by the petitioner against the respondents for claiming compensation on account of injuries sustained by the petitioner. You are hereby summoned to appear before the above Hon'ble court either in person or through an Advocate duly instructed on 05-01-2023 at 10-30 a.m, failing which, the matter will be heard and decided exparte.

//by court order//

N. Ramaiah, LL.B., Advocate, Tirupathi.